పత్రికాప్రకటన కాకినాడ జనవరి 07, 2020.

జిల్లాలో 2021 జనాభా లెక్కల సేకరణ సంబంధించి ఏర్పాటు జరుగుతున్నాయని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. ఎపి, హైదరాబాదు, సెన్సస్ డైరెక్టర్ ఇళ్లంబర్తీ హైదరాబాదు నుండి మంగళవారం జిల్లా కలక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి, జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 7రెవెన్యూ డివిజన్లు, రెండు మున్సిపల్ కార్పొరేషన్లు, 10 మున్సిపాలిటీలు, 64 మండలాలు, 1681 గ్రామాలకు సంబంధించి 2011లో 14,28,528 హౌస్ హోల్డ్ స్ ఉండగా 2019 సంవత్సరంలో 15,35,666 హౌస్ హోల్డ్ స్ ఉన్నాయన్నారు. ఇందులో 2019 సం.నాటికి పురుషులు సంఖ్య 28,62,706, స్త్రీలు 28,93,089, మొత్తం 57,55,795 మంది ఉన్నారన్నారు. జిల్లాకు సంబంధించి ప్రిన్సిపల్ సెన్సస్ అధికారిగా జిల్లా కలక్టర్, జాయింట్ ప్రిన్సిపల్ సెన్సస్ అధికారిగా జాయింట్ కలక్టరు, జిల్లా రెవెన్యూ అధికారి జిల్లా సెన్సస్ అధికారిగా వ్యవహరించనున్నారని కలక్టర్ తెలిపారు. గ్రామ,నగర రిజిష్ట్రేషన్ సంబంధించి న వివరాలు డైరెక్టర్ ఆఫ్ సెన్సస్‌కు పంపించడం జరిగిందన్నారు. జిల్లాకు సంబంధించిన ఆరుగురు మాష్టారు ట్రైనర్స్ గా గుర్తించడం జరిగిందన్నారు. అదే విధంగా పీల్డ్ ట్రైనర్స్‌గా 165 మందిని నియమించనున్నట్లు కలక్టరు తెలిపారు. ట్రైనర్స్‌కు సంబంధించి వివరాలు సిఎమ్ఎమ్ఎస్ పోర్టర్ లో వివరాలు నమోదు చేయాలన్నారు. పీల్డ్ ట్రైనర్స్‌కు సంబంధించి మాష్టర్ ట్రైనర్స్‌తో ఈ నెల 27 నుండి 31వ తేదీ వరకు 5రోజులు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు కలక్టరు తెలిపారు. సెన్సస్ సంబంధించి అన్ని మున్సిపల్ కమీషనర్లు, తాహసిల్థార్లు భాగస్వాములు అయ్యే విధంగా చూడాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్‌ఓ (ఇన్ చార్జి) ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, కాకినాడ నగర్ కమీషనర్ కె.రమేష్, రాజమహేంద్రవరం డిప్యూటీ కమీషనర్, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)